కథ

# జాస్మిన్

కె.వి.నాగేశ్వరరావు


వర్షాకాలం... రాత్రి తొమ్మిది గంటలయింది. ఉదయం నుంచి మబ్బుగా వున్న వాతావరణం పూర్తిగా మారిపోయింది. ఉన్నట్టుండి ఉరుములు, మెరుపులతో వర్షం ఒక్కసారిగా కురవడంతో పాటు ముసురులా పట్టుకుంది.

మా ఆవిడ తన స్నేహితురాలి కుమార్తె ఎంగేజ్‌మెంట్ ఫంక్షన్‌కు ఊరెళ్ళటంతో, ఒంటరిగా ఇంట్లో కూర్చుని ఏమీ తోచక టీ.వీ. ఆన్ చేశాను. జీ తెలుగు ఛానల్‌లో డ్యాన్స్ షో వస్తోంది.

గబుక్కున కాలింగ్ బెల్ మోగడంతో, ఆసక్తిగా టీ.వీ. చూస్తున్న నేను ఒక్క క్షణం తత్తర పడ్డాను. అంతలోనే మళ్ళీ తేరు కున్నాను.

మేము ఇల్లు మారిన సంగతి ఇంకా ఎవ్వరికీ తెలీదు. మరి ఈ టైంలో వచ్చింది ఎ...వ...రై... ఉంటారు? అనుకుంటూ టీ.వీ. ఆఫ్ చేసి, వెళ్ళి తలుపు తీశాను.

అంతే! నిర్ఘాంతపోయాను.





సరిగ్గా అప్పుడు- అక్కడ... అక్కడ...

గుమ్మంలో నాకెదురుగా ఓ ఇరవైఏళ్ళ అందమైన అమ్మాయి నిలబడి వుంది. ఇంతకు ముందు ఆమెని ఎక్కడా చూసినట్టు లేదు. పాల నురుగులాంటి తెల్లచీరలో, తల్లో అరవిరిసిన మల్లెపూలతో వర్షంలో తడిసి ముద్దయిపోయి, చలికి గడగడ వణుకుతూంది.

పసిడి ఛాయ... నక్షత్రాల్లా మెరిసే కలువల్లాంటి కనులు... సంపెంగలాంటి నాసిక... గులాబీ రేకుల్లా లేలేత అధరాలు... కవ్వించే కుచద్వయం... నాజూకైన

నడుములో ఊరించే చిన్ని ముడుత... పినాకిని సైకత తీరాన్ని తలపించే ముచ్చటైన నాభి... వెరసి దివి నుండి భువికి దిగివచ్చిన శృంగార దేవకన్యలా వుంది.

రెప్పార్పకుండా మోహనంగా ఆమెకేసి చూస్తూ వుండిపోవడంతో, గుమ్మంలో ఆ అమ్మాయి ఇబ్బందిగా కదులుతూ. ''ఎ...వం...డీ... లోపలికి... రావచ్చా?... ప్లీజ్...'' అనడిగింది.

చలికి ఆమె స్వరం వణుకుతూంది. సిగ్గుతో ఆమె ముఖం ఎర్రగా కందిపోయింది.

ఆ మాటకు ఉలిక్కిపడి, అంతలోనే తెప్పరిల్లి– అప్పటి వరకు ఆమె అవస్థని గమనించనందుకు ఫీలవుతూ, ''రండి!... అక్కడ టవల్ వుంది. ముందు తల తుడుచుకోండి. లేకుంటే జలుబు చేస్తుంది'' అంటూ స్టాండ్ వైపు చూపిస్తూ పక్కకి తొలగి దారి ఇచ్చాను.

''తల తుడుచుకుంటే చలి తగ్గుతుందటండీ? బట్టలన్నీ వర్షంలో తడిసి ముద్దయి పోయాయి. చీర విప్పి, పిండి ఆరేసుకోవాలి. మీ ఆవిడ చీర గానీ... నైటీ గానీ... ఇవ్వగలరా? ప్లీజ్...'' అందామె లోపలికొస్తూ.

ఆమె కలుపుగోలుతనము నాలో అలజడి కలిగిస్తుండగా, బీరువాలో పైనే వున్న పింక్ కలర్ నైటీ ఆమెకిస్తూ– ''స్నానంచేసి ఇది వేసుకోండి. తడిసిన మీ బట్టలన్నీ వెనక వరండాలో ఆరబెట్టుకోండి'' అని ఆమెకి బాత్ రూం చూపించాను.

''సారీ, మిమ్మల్ని ఇబ్బంది పెట్టాను'' అంటూనే నేనిచ్చిన నైటీ, స్టాండ్ పై వున్న టవల్ తీసుకుని బాత్‌రూంకేసి నడిచింది.

కాసేపటికి ఫ్రెష్‌గా తలస్నానం చేసి నైటీ వేసుకొచ్చిందామె. ఆమె శరీరం మీద నుంచి శాండిల్ పరిమళం గమ్మత్తుగా గదంతా వ్యాపించింది.

నైటీలో క్రేజీ...క్రేజీగా... తాజా రెడ్ రోజ్‌లా మెరిసిపోతున్న ఆ రూపసిని ఆసక్తిగా చూస్తున్నాను.

''ఏమిటలా వండర్‌గా చూస్తున్నారు? మీ ఆవిడ నైటీ నాకు సరిగ్గా సరిపోయిందండీ'' అందామె ముసి ముసిగా నవ్వుతూ.

''అహఁ!... ఏం లేదు... ఏం లేదు...'' అన్నాను చూపులు మరల్చుకుంటూ కంగారుగా.

నా తడబాటును చూసి పకపకా నవ్వింది.

ఒకసారి చూస్తే... మళ్ళీ మళ్ళీ ఆమె మేని ఒంపుసొంపుల్ని చూడాలనిపించకపోతే... ఆ మగాడి మగతనాన్ని సందేహించాల్సిందే. అద్భుతమైన పర్సనాలిటీ ఆమెది.

టవల్‌తో ఆమె తల తుడుచుకుంటోంది.

లోపల బ్రా కూడా తీసేసినట్టుంది.

తల తుడుచుకుంటూ కదులుతున్నప్పుడల్లా లయబద్ధంగా ఊగుతున్నాయి నైటీ లోపల ఆమె యవ్వన గిరులు.

చక్కటి బాడీషేప్.

ఎవరో తొందర చేస్తున్నట్లు బిగ్గరగా సకిలిస్తూ పరుగులు దీయడం ప్రారంభించాయి నాలో కోరికలు.

రక్తం వేడెక్కిపోయింది.

ఒంట్లో సునామీ ప్రకటనలు.

సరిగ్గా అప్పుడు.

''ఫ్రిజ్‌లో పాలున్నాయా?'' అనడిగింది నన్ను ఓరగా చూస్తూ.

ఉలిక్కిపడి, ''పాలు ఎందుకు?'' అన్నాను.

''గుండెల్లో చలిచలిగా వుంది. వేడిగా టీ చేసుకుని తాగితే వెచ్చగా వుంటుంది'' అంది.

''లేవు!...'' అంటూ గంట కిందట ఫ్లాస్క్‌లో తెచ్చుకున్న టీని కప్పులో పోసి ఇచ్చాను.

''థాంక్స్!'' అందామె వయ్యారంగా టీ అందుకుని మెల్లిగా సిప్ చేస్తూ.

రెప్పవాల్చకుండా ఆరాధనగా ఆమెనే చూస్తూ, జీవితమంతా అనుభవించినా తరగని ఈ అందమైన ఆస్తి నాపరమైతే ఎంత బాగుండేది? అనుకున్నాను.

సరిగ్గా నిముషం తర్వాత.

ఆమె టీ తాగడం ముగించి ముందుకు వంగి, కప్పు టీపాయ్ మీద పెడుతూ, ''మీ పేరు తెలుసుకోవచ్చా?'' ఉత్సుకతగా అడిగింది.

ఆమె అలా వంగడంతో నైటీలోంచి కించిత్ గర్వంతో తొంగి చూసే పాల పర్వతాలు కవ్విస్తూంటే... క్యూరియస్‌గా చూస్తూ ''మదన్'' అన్నాను.

''అచ్చా!... నాపేరు జాస్మిన్... మీ పేరుకు తగ్గట్టుగా మీది హ్యాండ్ సమ్ పర్సనాలిటీ... పైగా చూపులతోటే నా ఒళ్ళంతా తడిమేస్తున్నారు. రసికులే!'' అందామె.

ఆమె ఫాస్ట్‌నెస్ నచ్చి. ''థాంక్యూ ఫర్ యువర్ కాంప్లిమెంట్. మీ బ్యూటీ మాత్రం రియల్లీ మార్వలెస్. ఇంత అందాన్ని నేనింతవరకు చూడలేదంటే నమ్మండి'' అన్నాను.

సరిగ్గా అప్పుడు–

ఆమె గుండెల్లో పూవిలుకాని అమ్ములు దిగబడుతున్నాయి.

తక్షణం ఆ సౌందర్యరాశి కొంటెగా కన్నుగీటుతూ, ''రౌడీల బారిన పడకుండా హోరున కురుస్తున్న వర్షంలో నాకు రక్షణ ఇచ్చి ఆదరించిన మహనీయులు మీరు. ఎలా తీర్చుకోను మీ రుణం?'' అంటూ చనువుగా వచ్చి నా మెడను తన రెండు చేతులతో చుట్టేసి, ''ఈ రేయి మీదే!'' అని చెవిలో గుసగుసలాడుతూ లలిత లలితంగా నా పెదవుల్ని ముద్దాడింది.

సుతి మెత్తగా నా శరీరాన్ని గుచ్చుతున్న ఆమె పరువాల తాకిడి. పువ్వులాంటి ఆమె మెత్తటి స్పర్శ నన్ను పాతికేళ్ళ కుర్రాడినిగా మార్చేస్తోంది.

ఆమె గుండెల చప్పుడు– శృతులు, లయలు, స్వరాలు కలిసిన మధుర గీతంలా వినిపిస్తోంది. రక్తం బదులు నా నరాలలో ద్రాక్ష రసం ప్రవహిస్తున్నట్టు శరీరం మత్తెక్కిపోతూంది.

అరవిరిసిన ఎర్ర కలువలా అందాలు పరచి ఆహ్వానిస్తున్న ఆ అప్సరసను ఆస్వాదించేందుకు గండుతుమ్మెదనై ఆమెను ఫోమ్ బెడ్ మీదకి చేర్చాను.

అభ్యంతరం చెప్పలేదామె.

నాలో కోర్కెలు కోడెత్రాచుల్లా పడగలువిప్పి బుసలుకొడుతుంటే...ఇక ఏ మాత్రం ఆగేది లేదన్నట్లుగా గులాబీ రేకుల్లాంటి ఆమె లేలేత పెదవుల్లోని మధురామృతాన్ని చవిచూస్తూ, ఆమె శరీరంలో సరిగమలు పలికించాను.

అప్పుడు...అప్పుడు... ఆ మెరుపు తీగ చిగురుటాకులా కంపిస్తూ, పందిరికి చుట్టుకున్న మల్లెతీగలా నన్ను గాఢంగా పెనవేసుకుపోయింది. ఆమె అణువణువునా జ్వాలాజ్వలితమైన మదనతాపం సెగలుపొగలు కక్కుతూంటే... మరుక్షణం నేను పోటెత్తిన సముద్రంలా ఎగిసిపడుతూ ఆమెని తుఫానులా కమ్మేశాను.

ఆ ఉప్పెనలో ఎటుకొట్టుకుపోయామో, ఎక్కడ తేలామో మాకే తెలీదు.

''శ్రీవారూ... మిమ్మల్నే... లేవండీ... ఉదయాన్నే క్యాంపుకెళ్ళాలన్నారు. టైం ఏడు కావస్తోంది.'' అంటూ కాఫీ కప్పుతో బెడ్ దగ్గరకొచ్చి నిద్ర లేపింది నా భార్య, సరస్వతి.

అంతే! మధుర స్వప్నం చెదిరిపోయింది.

*

